VISAKA INDUSTRIES LIMITED®
CIN: L52520TG1981PLC003072
Regd. & Corporate Office : "VISAKA TOWER", 1-8-303/69/3, S.P. ROAD, SECUNDERABAD - 500 003.
TEL : +91-40-2781 3833, 2781 3835, www.visaka.co E-mail : vil@visaka.in

Ref: VILSTEX/FY2026/30 Date: 31.07.2025

To,

National Stock Exchange of India Limited Exchange Plaza, 5th Floor, Plot No. C/1G Block, Bandra Kurla Complex, Bandra (East), Mumbai – 400 051	BSE Limited The Senior General Manager, Listing Compliances, Floor 25, P. J. Towers, Dalal Street, Mumbai – 400 001
Scrip Code – VISAKAIND	**Scrip Code – 509055**

Dear Sir / Madam,

Sub: Newspaper Advertisement – Disclosure under Regulation 30 and 47 of SEBI (LODR) Regulations, 2015 ("SEBI Listing Regulations")

Pursuant to Regulation 30 read with Schedule III Part A and Regulation 47 of SEBI Listing Regulations, we hereby enclose copies of newspaper advertisement published in connection with **"Public Deposit Scheme of the Company"** in following newspapers:

1. Business Standards (In English) all editions on July 30, 2025
2. Velugu (In Telugu) all editions on July 30, 2025

Copies of the said publication enclosed herewith are also available at the Company's website at: https://visaka.co/assets/website/files/investors/Announcements/2025-26/Public-Deposit-Scheme-30July2025.pdf

Yours faithfully,
for VISAKA INDUSTRIES LIMITED

RAMAKANTH KUNAPULI
Digitally signed by RAMAKANTH KUNAPULI
Date: 2025.07.31 17:32:17 +05'30'

Ramakanth Kunapuli
Assistant Vice President & Company Secretary

Encl. a/a.

సివిల్ సప్లై శాఖపై ఈడీకి బీఆర్ఎస్ ఫిర్యాదు

బషీర్‌బాగ్, వెలుగు: సివిల్ సప్లై శాఖలో స్కామ్ జరిగిందంటూ బషీర్ బాగ్ లోని ఈడీ కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ తో పాటు పార్టీ నాయకులు పలు డాక్యుమెంట్లు ఈడీ అధికారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. సివిల్ సప్లై శాఖలో జరిగిన స్కామ్ పై ఈడీ అధికారులకు పలు ఆధారాలతో ఫిర్యాదు చేశామన్నారు. అలాగే, సీబీఐ , ఏసీబీ తో పాటు విజిలెన్స్ కు కూడా త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మీడియాకు పూర్తి వివరాలు వెల్లడిస్తామని కమలాకర్ తెలిపారు.

రన్నింగ్ బస్సులో మంటలు

గచ్చిబౌలి, వెలుగు: ఐటీ కారిడార్‌లో మంగళవారం ఓ ప్రైవేట్ బస్సు ఇంజిన్ లో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఉదయం ఐటీ ఉద్యోగులతో ఐఐఐటీ జంక్షన్ నుంచి విప్రో జంక్షన్ వైపు బస్సు వెళ్తోంది. గోపిచంద్ అకాడమీ వద్దకు చేరుకోగానే ఇంజిన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో డ్రైవర్ అప్రమత్తమై బస్సును పక్కకు నిలిపాడు. మాదాపూర్ ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు ఆర్పారు.

వైభవంగా రంగనాయక స్వామి రథోత్సవం

ఘట్‌కేసర్, వెలుగు: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్‌లోని శ్రీగోదా సమేత మన్నార్ రంగనాయకస్వామి రథోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. మాజీ మంత్రి మల్లారెడ్డి, టీపీసీసీ ఉపాధ్యకుడు తోటకూర వజ్రేశ్‌యాదవ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, హరివర్దన్‌రెడ్డి రథాన్ని ముందుకు లాగి ప్రారంభించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది.

తెలంగాణ కవులంటే ఎందుకంత చిన్నచూపు?

- సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి

జూబ్లీహిల్స్, వెలుగు: తెలంగాణ కవులంటే సినీ పరిశ్రమకు ఎందుకంత చిన్నచూపని సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి ప్రశ్నించారు. మంగళవారం ఫిలిం చాంబర్‌లో ప్రముఖ కవి డాక్టర్ సి.నారాయణరెడ్డి (సినారె) 94వ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన పాశం యాదగిరి చాంబర్ పెద్దలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపాల్కే అవార్డు పొందిన తెలంగాణ వ్యక్తి పైడి జయరాజ్, ఎన్నో పాటలు రాసిన సినారె, దాశరథి ఫొటోలను ఎందుకు పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు చలన చిత్ర మండలి తీరు మార్చుకోకపోతే పెట్టుబడిదారులను సరిహద్దులు దాటిస్తామని హెచ్చరించారు. పోలీసులు ఆయనకు నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించారు.

చిరుత కోసం బోన్లు

గండిపేట్, వెలుగు: నార్సింగి ప్రాంతంలో సంచరిస్తున్న చిరుతపులిని పట్టుకునేందుకు చర్యలు ముమ్మరం చేసినట్లు చిలుకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి.లక్ష్మణ్ ప్రకటించారు. నార్సింగి, మంచిరేవుల ఫారెస్ట్ పార్క్, గండిపేట తదితర ప్రాంతాల్లో సంచరిస్తున్నది ఒకటే చిరుత అన్నారు. దానిని పట్టుకునేందుకు ప్రత్యేక బోన్ లు ఏర్పాటు చేసి, వాటిలో మేకలను ఎరగా పెట్టినట్లు తెలిపారు.

ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో రూ. 19 లక్షల ఫ్రాడ్

బషీర్‌బాగ్ ,వెలుగు: స్టాక్ మార్కెట్ లో ఇన్వెస్ట్‌మెంట్ పేరిట ఓ వృద్ధుడి వద్ద స్కామర్లు భారీగా డబ్బు కాజేశారు. టోలిచౌకి ప్రాంతానికి చెందిన 80 ఏళ్ల వృద్ధుడికి ఐఫెక్స్ క్యాపిటల్ పేరుతో స్కామర్లు సెబీ , ఎఫ్ఎస్‌సీ ఫేక్ డాక్యుమెంట్లు షేర్ చేశారు. వారిని నమ్మి రూ.19 లక్షల 9 వేలు ఇన్వెస్ట్ చేశాడు. ఆ తరువాత స్కామర్లు నంబర్ బ్లాక్ చేయడంతో స్కామ్ అని గుర్తించాడు.

ఫేక్ డీమార్ట్ యాప్‌తో రూ.1.17 లక్షలు..

నల్లకుంట ప్రాంతానికి చెందిన 66 ఏళ్ల వృద్ధుడికి స్కామర్స్ డీమార్ట్ రెడీ యాప్ పేరుతో ఓ లింక్‌ను పంపారు. కిరాణా సామాన్లు డిస్కౌంట్ గా వస్తాయని పేర్కొన్నారు. దీంతో వృద్ధుడు ఆ లింక్ క్లిక్ చేసి క్రెడిట్ కార్డు వివరాలు నమోదు చేశాడు. వెంటనే ఆయన అకౌంట్ నుంచి పలు దఫాలుగా రూ.లక్షా 17 వేలు డెబిట్ అయ్యాయి.

వాటర్ ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యానికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బలి

- పిల్లలను స్కూల్ బస్సు ఎక్కించి వస్తుండగా ఢీకొట్టిన వాహనం
- స్పాట్‌లోనే మృతి

శాలిని(ఫైల్)

గచ్చిబౌలి, వెలుగు: స్కూటీపై వెళ్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని వెనుక నుంచి వేగంగా వచ్చిన వాటర్ ట్యాంకర్ ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందారు. మణికొండ పుప్పాలగూడలోని బీఆర్‌సీ అపార్ట్‌మెంట్ లో ఇరువురి శాలిని(38).. భర్త వెంకటేశ్వర్లు, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటోంది. ఐటీ కారిడార్ లోని ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తోంది. మంగళవారం ఉదయం ఇద్దరు పిల్లలను స్కూటీపై తీసుకెళ్లి దర్గా ఎక్స్ రోడ్డు వద్ద స్కూల్ బస్సు ఎక్కించింది. తిరిగి ఇంటికి వెళ్తుండగా సుందర్ గార్డెన్ వద్ద వెనుక నుంచి వాటర్ ట్యాంకర్ ఢీకొట్టింది. స్కూటీపై నుంచి శాలిని కింద పడగా తల పైనుంచి ట్యాంకర్ వెళ్లడంతో స్పాట్‌లో మృతిచెందింది. రాయదుర్గం పోలీసులు డెడ్‌బాడీని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతురాలి సోదరుడు లోకేశ్ ఫిర్యాదుతో ట్యాంకర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపారు.

యూటర్న్ తీసుకుంటుండగా ..

కూకట్ పల్లి: యూటర్న్ తీసుకుంటుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ మృతిచెందాడు. గోకుల్ ఫ్లాట్స్‌లో నివసించే దాసరి భీమన్న(62) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు కూకట్ పల్లి మెట్రో పిల్లర్ నంబర్ 732 వద్ద యూటర్న్ తీసుకుంటున్నాడు. మియాపూర్ నుంచి వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఆటోని ఢీకొట్టడంతో భీమన్న మృతిచెందాడు.

రైలులో చైన్ స్నాచింగ్

ఘట్‌కేసర్, వెలుగు: స్లోగా వెళ్తున్న రైలులో ఓ మహిళ మెడలోంచి బంగారు గొలుసు లాక్కొని ఇద్దరు దుండగులు పరారయ్యారు. పోలీసులు, బాధితురాలు తెలిపిన ప్రకారం.. జక్కుల ప్రసాద్, సుధ దంపతులు మంగళవారం ఉదయం నాంపల్లిలో హైదరాబాద్ సిర్పూర్ కాగజ్ నగర్ రైలు ఎక్కారు. ఉదయం 7 గంటల సమయంలో రైలు ఘట్ కేసర్ రైల్వేస్టేషన్ పరిధి ఎన్ఎఫ్‌సీ నగర్‌కు రాగానే స్లో అయింది. ఆ సమయంలో జక్కుల సుధ నిద్రలోకి జారుకోగా ఇద్దరు దుండగులు ఆమె మెడలో ఉన్న 3.9 గ్రాముల బంగారు గొలుసు(తాళి) లాక్కొని రైలు దూకి పరారయ్యారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.